నేటి దినపత్రిక
# సూర్య
18 వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
గురువారం | 13 ఫిబ్రవరి 2025 | పేజీలు 8


## మాఘ శుద్ధ పౌర్ణమి వేడుక



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరం రంగనాయకులపేటలో వెలసిన శ్రీ తల్పగిరి రంగనాథస్వామి వారి దేవస్థానంలో బుధవారం మాఘ శుద్ధ పౌర్ణమి (వ్యాస పూర్ణిమ) సందర్భంగా ఉదయం శ్రీదేవి భూదేవి సమేత శ్రీరంగనాథస్వామి వారికి తిరుమంజనం, సాయంత్రం రంగనాథ స్వామివారికి బంగారు గరుడ సేవ ఉత్సవం జరిగింది. ఈ వేడుకను చూడడానికి భక్తులు విచ్చేసి స్వామి వారిని దర్శించుకొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారని కార్యనిర్వహణ అధికారి ఆళ్ళ శ్రీనివాసరెడ్డి, చైర్మన్ మంచికంటి శ్రీనివాసులు, ధర్మకర్తల మండలి వారు తెలిపారు.

### దుమ్ము, ధూళితో
## దుర్భరంగా రోడ్లు

8లో..



నగరంలోని పలు ప్రాంతాల్లో ప్రధాన రహదారులు సైతం దుమ్ము ధూళితో నిండిపోయి ఉన్నాయి. రోడ్డుపై ఒక వాహనం వెళ్లిందంటే ఈ దుమ్ముదుళి వల్ల ప్రజలు పడే అవస్థలు వర్ణనాతీతం.



### పనుల్లో పస లేదు..
## నిర్వహణ బాలేదు

- ప్రతి విషయంలో నిశిత పరిశీలనలు
- అన్నింటా అధికారులకు చురకలు
- నూతన డిజైన్లపై సూచనలు
- సీఎం దృష్టికి తీసుకువెళ్తాను
- చేయాలని ఉన్నా.. అందుకు తగ్గ నిధులు లేవు
- రాష్ట్ర నీటిపారుదల శాఖ సలహాదారు కన్నయ్య

ఇదేందయ్యా.. ఇలాగేనా పనులు చేసేది. నాణ్యత కానరావడం లేదే. అడుగడుగునా మీ నిర్లక్ష్యం, నిర్వహణ లోపం కనిపిస్తోంది. కాంట్రాక్టర్లతో కుమ్మక్కయ్యారా ! నాకు కథలు చెప్పవద్దు.. అంటూ ప్రతి విషయ పరిశీలనలోనూ రాష్ట్ర నీటిపారుదల శాఖ సలహాదారు కన్నయ్య అధికారులకు చురకలు అంటిస్తూ వచ్చారు.

*అనంతసాగరం, మేజర్‌న్యూస్ :*

సోమశిల జలాశయాన్ని బుధవారం నీటిపారుదల శాఖ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు ఎన్.కన్నయ్య నాయుడు సందర్శించారు. రాష్ట్రంలోని పలు ప్రాజెక్టుల స్థితిగతులపై అధ్యయనంలో భాగంగా ఆయన సోమశిలకు విచ్చేశారు. వచ్చి రాగానే కాసేపు కూడా సేద తీరకుండా, సోమశిల ప్రాజెక్టు, క్వాలిటీ కంట్రోల్ అధికారులను తనతో కూడా ఉరకలు పెట్టించారు. ప్రాజెక్ట్ స్పిల్ వే, హాయిస్ బ్రిడ్జి, గ్యాంట్రీక్రేన్ ప్రాంతం, రేడియల్ క్రస్ట్ గేట్లు, మద్రాస్ కెనాల్ తదితర ప్రాంతాలను పరిశీలించారు. గతంలో జరిగి ఉన్న పెయింటింగ్ పనుల తీరును పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేశారు. స్టాప్ లాక్ గేట్లకు, రోప్‌లకు కనీసం గ్రీసు కూడా లేదే అని ప్రశ్నించారు. బేరింగులు తుప్పు పట్టి ఉండటాన్ని గమనించి అసహనం వ్యక్తం చేశారు. పలు పనులకు సంబంధించి తగు ప్రతిపాదనలు జరిగి టెండర్లకు పిలిచామని

-మిగతా 7లో

### బెంచీ విషయమై
## విద్యార్థుల మధ్య ఘర్షణ

ముగ్గురు విద్యార్థులపై బ్లేడుతో దాడి చేసిన విద్యార్థి



4లో




### కార్బన్ క్యాప్చర్ టెక్నాలజీ అభివృద్ధికి
## ఐఐటీ - మద్రాస్‌తో ఎస్ఈఐఎల్ ఎనర్జీ ఒప్పందం

- పర్యావరణ పరిరక్షణ చర్యల్లో విప్లమాత్మక నిర్ణయాలు
- పరిశోధన కోసం రూ.71 లక్షల సీఎస్ఆర్ నిధులు కేటాయింపు
- హర్షం వ్యక్తం చేసిన చుట్టుపక్కల గ్రామాల ప్రజలు

ఎస్ఈఐఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ పర్యావరణ పరిరక్షణ చర్యల్లో భాగంగా కీలకమైన నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. ఈ విషయాన్ని బుధవారం ప్రాజెక్ట్ యాజమాన్యం తెలియజేసింది.

2లో..

## సీబీఐ విచారణకు సిద్ధమా !



- వ్యక్తిత్వ హననం కలిగిస్తే సహించేది లేదు
- మాజీ మంత్రి కాకాణి ధ్వజం

### 'స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్'పై ప్రజలకు అవగాహన
## కల్పించండి

అదనపు కమిషనర్ నందన్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక ప్రతి నెల 3వ శనివారం నిర్దేశించిన 'స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్' కార్యక్రమంపై ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించి, పర్యావరణ పరిరక్షణలో వారిని భాగస్వాములు చేయాలని నెల్లూరు నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ వైఓ.నందన్

-మిగతా 2లో

# మద్యం దుకాణం ఏర్పాటుపై మహిళలు ఆందోళన





**జలదంకి, మేజర్‌న్యూస్ :** జలదంకి మండలంలోని కోదండరాంపురం గ్రామంలో బ్రాహ్మణ క్రాక గ్రామలో నిర్వహిస్తున్న మద్యం దుకాణాన్ని రాత్రికి రాత్రే కోదండరాంపురం గ్రామంలో ఏర్పాటు చేయడంతో ఆ గ్రామానికి చెందిన మహిళలు, ప్రజలు బుధవారం దుకాణం ఏర్పాటు చేసిన వద్ద ఆందోళనకు దిగారు. రోడ్డుపై బైఠాయించి తమ నిరసనను నినాదాల రూపంలో వ్యక్తపరిచారు. గత నెల రోజుల క్రితం మద్యం దుకాణం కోదండరాంపురం గ్రామంలో ఏర్పాటు చేయడానికి నిర్మాణం పనులు జరుగుతుండగా, గ్రామ మహిళలు, ప్రజలు అడ్డుకున్నారు. అప్పుడు జలదంకి పోలీసులు మహిళలను జలదంకి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అయితే నిర్మాణం పనులు చేపడుతున్న వారు అక్కడ గేదెల కోసం షెడ్డు నిర్మిస్తున్నట్లు తెలపడంతో మహిళలు కూడా మిన్నకుండిపోయారు. అనంతరం వారు పోలీసులు సంప్రదించగా మద్యంషాపు ఏర్పాటు చేస్తే తమకు తెలపాలని వివరించారు. ఆ క్రమంలో జరిగిన పరిణామాలు అంతటితో ముగిశాయి. అయితే మంగళవారం అర్ధరాత్రి బ్రాహ్మణ క్రాకలో ఉన్న మద్యంషాపును అకస్మాత్తుగా రాత్రికిరాత్రే కోదండరాంపురం గ్రామంలో ఏర్పాటు చేశారు. దీంతో స్థానిక మహిళలు, ప్రజలు ఆందోళనకు తెర తీశారు. బరుల షెడ్డు అని చెప్పి.. మమ్మల్ని మోసిగించి మద్యం దుకాణం ఏర్పాటు చేయడం ఏమిటని ప్రశ్నించారు. అక్కడ మద్యం దుకాణం వద్దంటూ స్థానిక ఎస్ఐ, తహసిల్దార్, కావలి ఆర్డీఓ, కావలి ఎక్సైజ్ కార్యాలయం, కలెక్టర్ కార్యాలయాల్లో వినతులు అందజేశామన్నారు. అలాగే స్థానిక ఉదయగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కాకర్ల సురేష్ వద్దకు వెళ్లి మా సమస్యలు విన్నవించడంతో కోదండరాంపురం గ్రామంలో మద్యం దుకాణం లేకుండా చేస్తానని హామీ ఇచ్చారన్నారు. గ్రామంలోని మహిళలు, విద్యార్థులు, వృద్ధులు, ప్రజల సమస్యలను ఎమ్మెల్యే తెలుసుకుని కోదండరాంపురం గ్రామంలో మద్యం దుకాణం లేకుండా చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ఈ క్రమంలో బుధవారం రాత్రికి రాత్రే ఏర్పాటు చేసిన మద్యం దుకాణం వద్ద గ్రామస్తులైన మేము ఆందోళనకు దిగామన్నారు. దీంతో స్థానిక ఎస్ఐతోపాటు కావలి ఎక్సైజ్ సీఐ శ్రీనివాసులు కూడా మాకు న్యాయం చేస్తామని తెలిపారు. అనంతరం ఉదయగిరి ఎమ్మెల్యే జలదంకి మండల పర్యటన నిమిత్తం వస్తున్న సందర్భంగా 14 మైలు వద్ద ఆయన్ను కలిసి తమ సమస్యలను ఆయనకు వివరించామన్నారు. ఆయన స్పందించి మాకు న్యాయం చేస్తానని తెలిపారు.

## 'స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్'పై
## ప్రజలకు అవగాహన కల్పించండి

(మొదటి పేజీ తరువాయి)

సూచించారు. పబ్లిక్ హెల్త్ విభాగం, వార్డ్ సచివాలయ శానిటేషన్ కార్యదర్శులతో సమీక్ష సమావేశాన్ని కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ.. ఇంటింటి చెత్త సేకరణలో తప్పనిసరిగా తడి పొడి చెత్తను విడిగా సేకరించేలా పారిశుద్ధ సిబ్బందిని క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని సూచించారు. వేస్ట్ టు ఎనర్జీ ప్లాంటును రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణ ఆదేశాల మేరకు వెంకటాచలం ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలియజేశారు. స్వచ్ఛ సంకల్ప సొసైటీ, మెప్మా, ఇతర స్వచ్ఛంద సంస్థల ద్వారా 'స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్' కార్యక్రమంపై అవగాహన సదస్సులను సచివాలయాల వారిగా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. హెూం కంపోస్ట్ ద్వారా ఇళ్లలోనే ఎరువును తయారు చేసి చెట్లకు ఉపయోగించుకునే విధానంపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఇంటి ఆవరణలో మొక్కల పెంపకాన్ని చేపట్టే వారి కోసం తడి చెత్త వ్యర్థాల ద్వారా హెూం కంపోస్ట్ తయారు చేసుకునే విధానంతో వ్యర్థాలను సద్వినియోగం చేసుకోగలమని ప్రజల్లో చైతన్యం కల్పించాలని సూచించారు. చెత్త సేకరణ వాహనాలు చెత్తను తరలించే సమయంలో వ్యర్థాలు రోడ్లపై పడకుండా తప్పనిసరిగా పూర్తిస్థాయిలో కప్పి ఉంచేలా జాగ్రత్త చర్యలు తీసుకునేలా పర్యవేక్షించాలని ఆదేశించారు. అదేవిధంగా అన్ని డివిజన్లలో క్రమం తప్పకుండా డ్రైన్ కాలువల పూడికతీత, సిల్ట్ ఎత్తివేత పనులను చేపట్టాలని, తడి పొడి చెత్తను విడివిడిగా సేకరించేలా సిబ్బందిని పర్యవేక్షించాలని అదనపు కమిషనర్ ఆదేశించారు. ట్రేడ్ లైసెన్స్‌ల మంజూరు, కొత్త లైసెన్సుల గుర్తింపు ప్రక్రియను ప్రతి రోజు పర్యవేక్షించాలని, బహిరంగ ప్రదేశాలలో వ్యర్థాలు వేసే వారిని గుర్తించి జరిమానాలు విధించాలని సూచించారు.

# సీబీఐ విచారణకు సిద్ధమా !

### వ్యక్తిత్వ హననం కలిగిస్తే సహించేది లేదు
### మాజీ మంత్రి కాకాణి ధ్వజం

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** రామదాసు కండ్రిగ భూములకు సంబంధించి దమ్ము ధైర్యం ఉంటే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సిబిఐ ఎంక్వయిరీ చేయించాలని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి సవాల్ విసిరారు. బుధవారం జిల్లా వైసీపీ కార్యాలయం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యక్తిత్వ హననం కలిగించే విధంగా కొన్ని పత్రికలు అసత్య వార్తలు రాస్తున్నారని చెప్పారు. 2016 సంవత్సరంలో రామదాసు కండ్రిక భూముల నష్ట పరిహారాన్ని రైతుల నుండి సోమిరెడ్డి ఏవిధంగా కొట్టేయడానికి స్కెచ్ వేశాడని పేర్కొన్నారు. రామదాసు కండ్రిక భూములకు సంబంధించి, రైతులకు మార్కెట్ విలువ కన్న 10 శాతం ఎక్కువ ఇప్పించి, న్యాయం చేశామని చెప్పారు. సోమిరెడ్డి అవినీతి వల్ల సర్వేపల్లిలో పరిశ్రమలు రావడానికి భయపడుతున్నాయని పేర్కొన్నారు. రైతుల నుండి ఖాళీ చెక్కులపై సంతకాలు తీసుకొని ప్రభుత్వం నుంచి వచ్చిన నష్ట పరిహారాన్ని సోమిరెడ్డి జేబులో వేసుకున్నారని ఆరోపించారు. 2016లో రామదాసు కండ్రిక భూములలో జరిగిన అవినీతి కార్యక్రమం నుండి ఇప్పటి వరకు జరిగిన అన్ని విషయాలలో కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన సిబిఐ ద్వారా చంద్రబాబు విచారణ చేయించాలని డిమాండ్ చేశారు. సిబిఐ విచారణ చేపడితే సోమిరెడ్డి జైలుకు వెళ్లడం ఖాయమని జోస్యం చెప్పారు. టిడిపికి మద్దతుగా ఉన్న పత్రికల్లోనే సోమిరెడ్డి అక్రమాల గురించి ఆనాడూ కథనాలు పుంకాలు పుంకాలుగా వచ్చాయని పేర్కొన్నారు. సోమిరెడ్డి తనను రాజకీయంగా ఎదుర్కోలేక తనపై, నా కుటుంబ సభ్యులపై ఆరోపణలు చేస్తూ, అసత్య ప్రచారాలు చేస్తున్నాడని వివరించారు. నాపై సోమిరెడ్డి 17 విజిలెన్స్ ఎంక్వయిరీలు వేయించాడని ఏ ఒక్కటి రుజువు చేయలేక, తప్పుడు కేసులు పెట్టేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాడని వివరించారు. సోమిరెడ్డి లాంటి అవినీతిపరుడు పెట్టించే కేసులకు భయపడేది లేదన్నారు. సోమిరెడ్డి అవినీతి, అక్రమాలపై ప్రశ్నించడంలో తగ్గేదేలేన్నారు. సర్వేపల్లిలో క్రిబ్కో పరిశ్రమ వెళ్లిపోవడానికి సోమిరెడ్డి అవినీతియే కారణమన్నారు. సర్వేపల్లిలో పరిశ్రమల ద్వారా వచ్చే ఉపాధి కన్న, సోమిరెడ్డికి వచ్చే కమీషన్లపైనే దృష్టి ఎక్కువన్నారు. కమీషన్ల కోసం సోమిరెడ్డి పరిశ్రమలు రాకుండా అడ్డుకుంటున్నాడని ఆరోపించారు. సర్వేపల్లిలో సోమిరెడ్డి ఇసుక, మట్టి, గ్రావెల్, మద్యం, ఉద్యోగ నియామకాలు ఏది విడిచి పెట్టకుండా సంపాదిస్తున్నాడు. జిల్లాలో ఉద్యోగుల బదిలీల్లో లక్షల రూపాయలు దండుకుంటున్న ఏకైక నాయకుడు సోమిరెడ్డి అన్నారు.

టీడీపీ హయాంలోనే రామదాసుకండ్రిక భూముల్లో అవినీతి జరిగింది.. దాని మీద విచారణ జరిపే దమ్ము చంద్రబాబుకి కూడా లేదన్నారు. చిన్న పరిశ్రమల నుండి పెద్ద తరహా పరిశ్రమల వరకు సోమిరెడ్డికి కమీషన్లు ఇస్తే తప్ప, సర్వేపల్లిలో పరిశ్రమలు పెట్టేందుకు అవకాశం లేదని చెప్పారు.రామదాసు కండ్రిక భూముల విలువ 238 కోట్లు అంటూ సోమిరెడ్డి, టిడిపి పచ్చ మీడియాలో చేస్తున్న ప్రచారంలో 10 శాతం భూములు కేటాయించిన కంపెనీకి చెల్లిస్తే, భూములు వెనుకకు ఇచ్చేందుకు ఆ కంపెనీ సిద్ధంగా ఉందని తెలిపారు.సర్వేపల్లిలో సోమిరెడ్డి ఆగడాలతో పారిశ్రామిక ప్రగతికి నిరోధం ఏర్పడంతో పాటు, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కోల్పోయే ప్రమాదం ఏర్పడుతుందన్నారు.

## ప్రభుత్వంపై దుష్ప్రచారం తగదు



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** మన్యం జిల్లాలో గిరిజనులను భయభ్రాంతులకు గురయ్యేవిధంగా, వారి మనోభావాలను దెబ్బతీసి ప్రభుత్వంపై వైసీపీ ఎమ్మెల్సీ కుంభా రవిబాబు దుష్ప్రచారం చేస్తున్నారని టీడీపీ ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి పూల బాలసుబ్రమణ్యం తెలిపారు. గురువారం నెల్లూరులో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలుగుదేశం ప్రభుత్వం, గిరిజనుల సంక్షేమం, అభివృద్ధికి తోడ్పడే ప్రభుత్వమని, అందుకు అహర్నిశలు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అలాంటి వ్యక్తులపై, ప్రభుత్వంపై బురదచల్లే ప్రయత్నాన్ని విరమించుకోవాలన్నారు. వైసీపీ ఎమ్మెల్సీ కుంభా రవిబాబు టిడిపి ప్రభుత్వంపై దృష్ప్రచారం మానుకోకపోతే తగిన బుద్ధి చెబుతామన్నారు. టీడీపీతోనే గిరిజనులు అభివృద్ధి చెందుతారన్నారు. వైసీపీ నేతలు తప్పుడు ప్రచారాలను ప్రజలు తిప్పి కొట్టాలన్నారు. కార్యక్రమంలో చంద్రశేఖర్, దాసు, రమణయ్య, శ్రీను, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

### కార్బన్ క్యాప్చర్ టెక్నాలజీ అభివృద్ధికి
## ఐఐటీ - మద్రాస్‌తో ఎస్ఈఐఎల్ ఎనర్జీ ఒప్పందం

**ముత్తుకూరు, ఫిబ్రవరి 12 మేజర్‌న్యూస్ :** ఎస్ఈఐఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ పర్యావరణ పరిరక్షణ చర్యల్లో భాగంగా కీలకమైన నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. ఈ విషయాన్ని బుధవారం ప్రాజెక్ట్ యాజమాన్యం తెలియజేసింది. సంచలనాత్మక కార్బన్ క్యాప్చర్ టెక్నాలజీని (బొగ్గు పులుసు వాయువును సంగ్రహించే సాంకేతికత) అభివృద్ధి చేయడానికి ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి (ఐఐటి) మద్రాస్‌తో చేతులు కలిపింది. వినూత్న ప్రాజెక్ట్ కార్బన్ క్యాప్చర్ సామర్థ్యాన్ని గణనీయంగా పెంచే పేటెంట్ ఐఐటి (మద్రాస్) కలిగిన 'కీమోజెల్' అనే నానోపార్టికల్ ఆధారిత ద్రావకాన్ని ఇప్పటికే సృష్టించింది. క్షేత్ర స్థాయిలో 'కీమోజెల్' పనితీరును పరీక్షించేందుకు ఒక పైలట్ ప్రాజెక్ట్‌కు చర్యలు వేగవంతంగా తీసుకోవడం జరిగింది. పరిశోధనకు మద్దతుగా ఎస్ఈఐఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ కార్పొరేట్ సామాజిక బాధ్యతలో సుమారు రూ. 71 లక్షల నిధులు మంజూరు చేసినట్లు యాజమాన్యం తెలియజేసింది. కంపెనీ సీఈవో రాఘవ్ త్రివేది మాట్లాడుతూ.. ప్రాజెక్ట్‌లో ఐఐటి భాగస్వామ్యం కావడం చాలా అదృష్టమన్నారు. పారిశ్రామిక కార్బన్ క్యాప్చర్ ప్రక్రియలను మార్చగల శక్తి సామర్థ్యాలు ఉన్నట్లు తెలియజేశారు. 'కీమోజెల్' అనేది ఒక అమైనో ఉత్పన్న మైక్రోజెలేటెడ్ ద్రావకమని, సాంప్రదాయ అమైన్ ఆధారిత పరిష్కారాలతో పోలిస్తే ల్యాబ్ పరీక్షలలో మెరుగైన పనితీరును తెలియజేస్తుందని ప్రాజెక్టు సీఈఓ అన్నారు. అధిక కార్బన్ క్యాప్చర్ రేట్లు, అధిక ఆపరేటింగ్ ఉష్ణోగ్రతల వద్ద మెరుగైన పునరుత్పత్తి సామర్థ్యం, మెరుగైన ఎస్ఓ టు టాలరెన్స్‌తో సాంప్రదాయ అమైన్ ఆధారిత ద్రావకాలను అధిగమిస్తుందని తెలిపారు. ఐఐటి మద్రాస్‌నకు చెందిన ప్రొఫెసర్ జితేంద్ర సాంగ్వాయి నేతృత్వంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ కెమికల్ ఇంజినీరింగ్ బృందం, అతని రీసెర్చ్ స్కాలర్ యోగేంద్ర కుమార్‌తో కలిసి కార్బన్ క్యాప్చర్ కోసం కొత్త పద్ధతులను అభివృద్ధి చేయడానికి ప్రాజెక్టు యాజమాన్యంతో భాగస్వామ్యం కలిగి ఉన్నట్లు పేర్కొన్నారు. బొగ్గు ఆధారిత పవర్ ప్లాంట్ చిమ్నీల నుండి వెలువడే బొగ్గు పులుసు వాయువును సంగ్రహించుట సులభతరం చేయడానికి ప్రొఫెసర్ సాంగ్వై ఒక పైలట్ ప్లాంట్ ఏర్పాటు చేశామని ఆయన చెప్పారు. ప్రొఫెసర్ సాంగ్వాయి ప్రకారం పరివర్తనను సాధించడానికి పారిశ్రామిక సమూహాలను డీకార్బనైజ్ చేయడం చాలా కీలకము అనే విషయాన్ని విషయాన్ని తెలియజేశారు. పరిశ్రమఆధారిత కార్బన్ క్యాప్చర్ సీక్వెస్ట్రేషన్ టెక్నాలజీ లేకుండా సాధించడం చాలా కష్టం అన్నారు. పైలట్ ప్రాజెక్ట్ ద్వారావాస్తవిక పారిశ్రామిక పరిస్థితులలో స్థాపించబడిన ప్రమాణాలకు అనుగుణంగా 'కీమోజెల్' సాంకేతికత యొక్క పనితీరును అధ్యయనం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నామని సమగ్రంగా యోగేంద్ర కుమారు తెలియజేశారు.

గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలను తగ్గించడానికి, వాతావరణ మార్పుల కట్టడికి ప్రపంచ ప్రయత్నంలో కీలకమైన, మరింత సమర్థవం తమైన కార్బన్ క్యాప్చర్ టెక్నాలజీలఅభివృద్ధికి ఈ పరిశోధనలో పురోగతి గణనీయమైన ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. స్థిరమైన భవిష్యత్తుకు మద్దతుగా ఈ సాంకేతికతను మరింత అభివృద్ధి చేయడానికి, అమలు చేయడానికి ప్రాజెక్ట్ యాజమాన్యంతో పాటు ఐఐటి నిర్ణయాలకు కట్టుబడి పని చేస్తుందన్నారు.

# రోడ్డు భద్రత మాసోత్సవాలలో ఆర్టీసీ సిబ్బంది రక్తదానం

- రక్తదానం ఒక సామాజిక బాధ్యత
- రవాణాధికారి మురళీబాబు



**కావలి, మేజర్‌న్యూస్ :** రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా స్వచ్ఛంద రక్తదానం ఒక సామాజిక బాధ్యత అని జిల్లా ప్రజా రవాణాధికారి మురళీబాబు పేర్కొన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా బుధవారం ఎపియస్ ఆర్టీసీ, కావలి డిపో గ్యారేజ్ ఆవరణలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని జిల్లా ప్రజా రవాణాధికారి (రీజియన్ మేనేజర్) మురళీబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా మంగళవారం నెల్లూరు, కందుకూరులో రక్తదాన శిబిరాలు నిర్వహించామని, కార్మికులు అధిక సంఖ్యలో ముందుకు వచ్చి రక్తదానం చేసారని అన్నారు. ఐతే కావలిలో నిర్వహించిన శిబిరంలో కార్మికులు తమ కుటుంబ సభ్యులతో సహా పాల్గొని, పండుగ వాతావరణంలో రక్తదానం చేయడం విశేషమని అన్నారు. రక్తదానం ఒక సామాజిక భాధ్యత అని, తరచూ జరుగుతున్న రోడ్డు ప్రమాద భాదితులకు ప్రాణ దానమని అయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా కావలి డిపోలో అధిక సార్లు రక్తదానం చేసిన వారు పేరం సుబ్బారావు, కె.రవికుమార్, శ్రీనివాసులురెడ్డి, బుధవారం జరిగిన శిబిరంలో 16వ సారి రక్తదానం చేసిన ఆర్టీసీ ఉద్యోగి కుమారుడు డాకారపు నచికేత్ లను మురళీబాబు అభినందించారు. ఈ శిబిరంలో దాదాపు 100 మంది రక్తదానం చేశారు. డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు, అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) మారంరెడ్డి కల్పనా రెడ్డి, అసిస్టెంట్ ఇంజనీర్ (మెకానికల్) ఖాజామొహిద్దీన్, ట్రాఫిక్ సూపరింటెండెంట్ ఎం.రామకృష్ణ, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ డి.రవిప్రకాష్, ఉద్యోగ సంఘ నాయకులు టి.రఘునాథరెడ్డి, పి.చెంచు రామయ్య, వెంకటేశ్వర్లు, విజయం బాబు, కెవి రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ ఫలితాల్లో విజ్ఞాన్ డిగ్రీ కళాశాల విద్యార్థుల హవా



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** విక్రమ సింహపురి యూనివర్సిటీ నిన్న విడుదల చేసిన డిగ్రీ ఫైనల్ ఇయర్ ఐదవ సెమిస్టర్ పరీక్షా ఫలితాల్లో పొదలకూరు పట్టణంలోని విజ్ఞాన్ డిగ్రీ కళాశాల విద్యార్థులు మండల ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించి హవా కొనసాగించారు. బీఎస్సీ గ్రూప్ నందు షేక్ బేబీ 9.86 జీపీఏతో మండలం ఫస్ట్ సాధించగా, పఠాన్ రోమీదా భాను 9.84 జీపీఏతో మండల ద్వితీయ స్థానం కైవసం చేసుకుంది. అలాగే బీకాం గ్రూప్‌లో సిరిగిరి వైష్ణవి 9.42 జీపీఏతో కాలేజీ ఫస్ట్ తో పాటు, మండల సెకండ్‌లో నిలువగా, బోయిన అభినయ 9.14జీపీఏతో కాలేజీ సెకండ్‌గా నిలిచింది. బీఎస్సీలో బొమ్మి శ్రావణి 9.01 జీపీఏతో కళాశాల తృతీయ స్థానం కైవసం చేసుకుంది. ఇంతటి ఘనవిజయం సాధించిన విద్యార్థులను, అధ్యాపకులను కళాశాల యాజమాన్యం బుధవారం కాలేజీలో ఏర్పాటు చేసిన అభినందన సభలో అభినందించారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను శాలువాతో సత్కరించి, స్వీట్ బాక్స్ అందించారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జి.నారాయణరెడ్డి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఏ.సుబ్బారావు, అకాడమిక్ ఇన్‌చార్జ్ సీ.హెచ్.కృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ ఏ.చంద్రశేఖర్ అధ్యాపకులు ప్రతాప్, శ్రీనివాసులు, జీవీఆర్, జగదీష్, నాగమ్మ, మనోహర్, సునీతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ మల విసర్జన రహిత గ్రామం కార్యక్రమం




**బోగోలు, మేజర్‌న్యూస్ :** ప్రజలు బహిరంగ ప్రదేశాల్లో మలవిసర్జన చేయకు రాదని అల్లూరు ఎంపీడీవో వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. బహిరంగ మల విసర్జన రహిత గ్రామం కార్యక్రమంలో భాగంగా బుధవారం బోగోలు మేజర్ పంచాయతీ పరిధిలోని చెత్త నుండి సంపద తయారి చేసే కేంద్రాన్ని, బేతనిపేట గ్రామంలోని ఇంటింటికి తిరిగి మరుగుదొడ్లను పరిశీలించి గ్రామస్తులతో మాట్లాడారు. ఈ సందర్భంగా విలేకరులతో అల్లూరు ఎంపీడీవో వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బహిరంగ మల విసర్జన రహిత గ్రామం కార్యక్రమంలో భాగంగా బోగోలు పంచాయతీలోని ఇళ్లను పరిశీలించామని, బోగోలు మండలంలో మరుగుదొడ్డి లేని ఇంటికి మరుగు దొడ్లు కట్టుకునేదుకు ప్రభుత్వం ఆర్థిక సహాయం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్‌డి పెంచల వీరేంద్రబాబు, ఎంఆర్‌సి పెంచలయ్య, పంచాయతీ కార్యదర్శి జహీర్, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తని పరామర్శించిన ఆనం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆనం విజయకుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గం, 33వ డివిజన్ పరిధిలోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త అనారోగ్యంతో బాధపడుతున్న వి.అశోక్ కుమార్ విషయం తెలియగానే వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో 29వ డివిజన్ కార్పొరేటర్ షేక్ సత్తార్, జిల్లా అధికార ప్రతినిధి రావు శ్రీనివాస్ రావు(ఆర్ఎస్ఆర్), జిల్లా సెక్రెటరీ ఆదిరెడ్డి, నెల్లూరు రూరల్ మైనార్టీ అధ్యక్షుడు అబ్దుల్ రజాక్, నెల్లూరు రూరల్ వైయస్ఆర్ ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు నవీన్‌రెడ్డి, మైనారిటీ నాయకులు ఇక్బాల్, నారాయణరెడ్డి, అశోక్ దాస్, జాకీర్, ముజాఫర్, చంద్రారెడ్డి, జుబేర్, విజయ్, శ్రీనివాసులు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్యాన్సర్‌పై ఎస్టీ కాలనీ వాసులు అవగాహన



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి పట్టణంలోని ఎస్టీ కాలనీ వాసులకు బుధవారం క్యేన్సర్, బాల్య వివాహాలపై గండిపాళెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిణి శివకల్పన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె రొమ్ము. నోటి, గర్భాశయ, ముఖద్వార క్యేన్సర్లపై అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, వాటిని ప్రోత్సహించరాదన్నారు. క్యేన్సర్ అనుమానిత లక్షణాలు ఉంటే వైద్యుల వద్ద చూపించుకొని సకాలంలో చికిత్స పొందితే నయం చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది సందిరెడ్డి రామారావు, వైద్యఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థికసాయం



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని జీ.అయ్యవారిపల్లి పంచాయతీ దేకూరుపల్లి గ్రామానికి చెందిన బీజేపీ క్రియాశీలక సభ్యుడు పెరుమాళ్ల రమణయ్య బుధవారం అనారోగ్యంతో మృతిచెందడంతో బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ కదిరి వెంకటరంగరావు నాయకులతో కలిసి మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా బీజేపీ నియోజకవర్గ నాయకులు ముడమాల రమేష్‌రెడ్డి అందజేసి రూ.10వేల నగదును కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం దేహంపై పార్టీ జెండాను కప్పి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు నెల్లూరు వెంకటస్వామినాయుడు. మేకపాటి మాల్యాద్రినాయుడు, ఆవుల రోశయ్య, చెన్నయ్య, చల్లా సుబ్బరత్నం, వెంకటేశ్వర్లు, కార్తీక్, నరసయ్య, దుగ్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీసీ కార్పొరేషన్ రుణాల దరఖాస్తు గడువు పొడిగింపు

**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** బీసీ కార్పొరేషన్ ద్వారా అందించే రుణాల దరఖాస్తు గడువు ఫిబ్రవరి 15 వరకు పొడిగించబడింది. అర్హులైన అభ్యర్థులు స్వయం ఉపాధి యూనిట్ల స్థాపన కోసం ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఎంపీడీవో సూచించారు. ఇంతకుముందు దరఖాస్తు చేసుకోలేని వారు, ఈనెల 15లోపు తమ దరఖాస్తులను సమర్పించాల్సిందిగా తెలియజేయడమైనది. మరిన్ని వివరాల కోసం సంబంధిత అధికారులను సంప్రదించాలి.

## వీఎస్‌యూలో మెగా సప్లీమెంటరీ పరీక్షలు

**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** విక్రమసింహపురి విశ్వవిద్యాలయం పరిధిలో డిగ్రీ మెగా సప్లీమెంటరీ పరీక్షలు ఫిబ్రవరి 1 నుంచి కొనసాగుతున్నాయి. బుధవారం నిర్వహించిన మూడో సంవత్సరం, ఆరో సెమిస్టర్ (సీబీసీస్) పరీక్షలకు 133 మంది విద్యార్థులలో 129 మంది హాజరయ్యారు, నలుగురు హజరయ్యారు. కోవిడ్-19 నిబంధనలను పాటిస్తూ మాస్కులు, భౌతిక దూరంతో పరీక్షలు నిర్వహించామని పరీక్షల నిర్వాహణాధికారి డా. సి.హెచ్. వెంకట్రాయులు తెలిపారు.

## ముద్దాయిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలింపు

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి మండలం ముసునూరు గ్రామంలో కస్తూరిబా గాంధీ బాలికల స్కూలు నందు ఫిబ్రవరి 8వ తేదీన అర్ధరాత్రి బాలిక రూములోకి ప్రవేశించి విద్యార్థిని కొట్టి గాయపరిచిన విషయం కావలిలో అలాగే రాష్ట్రం సంచలనాత్మకంగా జరగడం విశేషం. దీనిపై హోమ్ మినిస్టర్ విషయం తెలుసుకొని చరవాణి ద్వారా సమాచారాన్ని తీసుకున్నారు. ఈ విషయాన్ని ఛాలెంజ్‌గా తీసుకున్న రూరల్ సీఐ జి. రాజేశ్వరరావు ముద్దాయిని అరెస్టు చేసి కోర్టులో హాజరపరచగా జడ్జి రిమాండ్‌కి తరలించారు.

# రిటైర్డ్ ఎంప్లాయిస్‌కు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ రిటైర్డ్ ఎంప్లాయిస్‌కు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఎంప్లాయిస్ ప్రధాన కార్యదర్శి ఐ.లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. బుధవారం నెల్లూరు జిల్లా జర్నలిస్ట్ పవన్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 3.5లక్షల మంది విశ్రాంత ఉద్యోగులు ఉన్నామని అందరూ కూడా 65 నుండి 90 సంవత్సరాలు వయస్సు కలిగి ఉన్నామని గత ప్రభుత్వములో తాము అనేక వడిదుడుకులను ఎదుర్కొన్నామన్నారు. తమకు రావలసిన బెనిఫిట్స్ అన్నింటిలో చాలా భాగము కోల్పోవడవడం జరిగిందన్నారు. ఎన్‌డీఏ ప్రభుత్వం అధికారములోనికి వచ్చిన తరువాత మా యొక్క లాంగ్ పెండింగ్ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. తమ పెండింగ్ సమస్యలు ఎన్‌డీఏ కూటమి అధికారములోనికి వచ్చిన తరువాత వెంటనే పరిష్కరిస్తారని ఆశించామని, కాని మాకు నిరాశే మిగిలిందని దీర్ఘకాల పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దృష్టికి తీసుకు పోతున్నామని పేర్కొన్నారు. 11వ పీఆర్‌సీ బకాయిలు 2020 సంవత్సరం నుండి వెంటనే వాయిదాల పద్ధతిలో చెల్లించాలని కోరారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉండగా 70 నుండి 75 సంవత్సరాలకు అడిషనల్ క్వాటమ్ ఆఫ్ ఫెన్షన్ 10శాతం, 15శాతం ఉన్నదని వైసీపీ ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తరువాత 11వ పీఆర్‌సీలో అడిషనల్ కాంటమ్ ఆఫ్ ఫెన్షన్ 7శాతం, 12శాతంకు తగ్గించడం జరిగింది. దానిని పాత పద్ధతిలో 10, 15శాతంకు పెంచాలని కోరారు. 2024 సంవత్సరంలో ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటికి 2023 జూలై నుండి ఒక్క డీఆర్ వాయిదా బకాయి ఉందని, 2024 జనవరి, జూలై నుండి డీఆర్‌లు రెండు పెండింగ్‌లో ఉన్నాయని వెంటనే మూడు వాయిదాల డీఆర్‌ను పెంచాలని కోరారు. అలాగే రిటైర్డ్ ఎంప్లాయిస్ న్యాయమైన కోరికలు అన్నిటిని తీర్చాలని కోరారు. ఈ సమావేశంలో అసోసియేషన్ నాయకులు నాగరాజు, శాస్త్రీ తదితరులు పాల్గొన్నారు.

## మహా చండీయాగంలో.. ఎమ్మెల్యే కావ్య



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి రూరల్ మండలం రాజువారి చింతలపాలెంలో శ్రీ శ్రీ విజయ దుర్గ ఆస్థాన పీఠం పత్రి బ్రహ్మయ్య స్వామి ఆధ్వర్యంలో శ్రీ మహాగణపతి లక్ష్మీ మహా చండీయాగం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి హాజరయ్యారు. ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో ఘన స్వాగతం ఆలయ సభ్యులు పలికారు. అనంతరం ఎమ్మెల్యే స్వామివారిని దర్శించుకుని మహా చండీయాగం పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు తీసుకొని కావలి పట్టణ, నియోజకవర్గ ప్రజలు రైతులు సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. కావలి అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నానని కావు నియోజకవర్గంలో ఎవరికి ఎలాంటి ఆపదలు రాకుండా కాపు కాస్తానని ఈ సందర్భంగా తెలిపారు.

# జాతీయ సైన్స్ దినోత్సవ సమీక్ష సమావేశం



**కావలి, మేజర్‌న్యూస్ :** జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని కావలి పట్టణంలోని రవి నర్సింగ్ హోమ్ నందు బుధవారం కావలి పట్టణ జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో విస్తృత కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా డాక్టర్ పి.శివప్రసాద్ హాజరై మాట్లాడుతూ.. జన విజ్ఞాన వేదిక ఆశయాలు చిన్నప్పటి నుంచి తనకు ఎంతో ఇష్టమని, అందుకని ఈ ఫిబ్రవరి 28వ తేదిన జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జరుగబోవు సైన్స్ సంబరాలలో తన వంతు సాయంగా పోటీల్లో పాల్గొన్న విద్యార్థిని, విద్యార్థులకు ప్రోత్సాహ బహుమతులు అందజేస్తానని తెలియజేశారు. సమాజంలో మూఢనమ్మకాలను పారద్రోలి, సైంటిఫిక్ టెంపర్ను పెంపొందిస్తున్న జన విజ్ఞాన వేదికకి నా యొక్క సంపూర్ణ సహకారాలు ఉంటాయని తెలియజేశారు. ఈ జాతీయ సైన్స్ దినోత్సవ సమావేశంలో జాతీయ సైన్స్ దినోత్సవంకు సంబంధించిన భవిష్యత్తు కార్యాచరణ గురించి, సైన్స్ పోటీల తేదీల ఖరారు గురించి, నిధుల సమీకరణ గురించి, కార్యక్రమాల పని విభజన గురించి చర్చించి తీర్మానించడం జరిగినట్లు జనవిజ్ఞాన వేదిక కావలి పట్టణ అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు తెలిపారు. అదేవిధంగా ప్రోత్సాహ బహుమతుల ప్రదాత డాక్టర్ పి.శివ ప్రసాద్‌కి జనవిజ్ఞాన వేదిక తరపున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ జనవిజ్ఞాన వేదిక గౌరవాధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్ అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు, కార్యదర్శి గాదిరెడ్డి హరనాథ్, కోశాధికారి టి.సుబ్బరామశర్మ, జన విజ్ఞాన వేదిక సీనియర్ నాయకులు ఆకుల రమణయ్య, ఉపాధ్యక్షులు కె.హరినారపురెడ్డి, శ్రీకర్ల వెంకయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు జి.కళ్యాణి, సహాయ కార్యదర్శి సి.శారద, కె.జాన్, గాదిరెడ్డి. మురళీకృష్ణ, బండికోటి చలపతిరావు, గుండల. శివయ్య, కార్యవర్గ సభ్యులు పీవీఎన్ సుధాకర్ రావు, వి.మల్లికార్జున రావు, డాక్టర్ పి.శివప్రసాద్, మండవ వెంకట రమణయ్య, దామిశెట్టి సురేంద్రనాథ్, జేవీవీ శ్రేయోభిలాషి కొల్లా మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీవారి తిరుమంజన వేడుకలు



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని వెంకయ్య స్వామి ఆలయ ప్రాంగణంలో వెలసివున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి, అమ్మ వార్లకు బుధవారం మాఘ పౌర్ణమి సందర్భంగా తిరుమంజన వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ ఆలయానికి నూతనంగా వెంకటేశ్వర స్వామి, అమ్మవార్ల విగ్రహాలను నున్నా మల్లికార్జున బానులోకప్రియ, శ్రీనివాస కృష్ణమోహన్ ఉమామహేశ్వరి, నవీన్ శ్రావణి దంపతులు బహుకరించారు. ఈ నేపథ్యంలోస్వామి అమ్మవార్లకు పాలు, తేనె, పెరుగు, నారికేళం, చందనాలతో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామి, అమ్మ వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణమోహనాచార్యులు (కృష్ణ స్వామి) పర్యవేక్షణలో ఈ వేడుకలు జరిగాయి. ఈ వేడుకల్లో పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొన్నారు.

# బెంచీ విషయమై విద్యార్థుల మధ్య ఘర్షణ

## ముగ్గురు విద్యార్థులపై బ్లేడుతో దాడి చేసిన విద్యార్థి

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బెంచీలో కూర్చొనే విషయమై విద్యార్థుల మధ్య చోటుచేసుకొన్న ఘర్షణలో ఓ విద్యార్థి ముగ్గురు విద్యార్థులపై బ్లేడుతో విచక్షణారహితంగా దాడి చేసి తీవ్రంగా గాయపర్చిన సంఘటన బుధవారం చోటుచేసుకొంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు. షేక్ అబ్దుల్ సిరాజుద్దీన్, షేక్ ముజిమిల్, షేక్ సభానీ, షేక్ అఫ్రోజ్‌లు 9వ తరగతి చదువుతున్నారన్నారు. పాఠశాలలో పదో తరగతి ప్రీ పబ్లిక్ పరీక్షలు జరుగుతుండడంతో బెంచీలు కొరత ఏర్పడింది. దీంతో ముజిమిల్, సుభానీ, అఫ్రోజ్‌లు మరోచోట నుంచి బెంచీని తీసుకొచ్చి తరగతి గదిలో వేసుకుని కూర్చొన్నారు. ఈ తరుణంలో అబ్దుల్ సిరాజుద్దీన్ అక్కడికి చేరుకొని తాను కూర్చొనే బెంచీ అని వారితో ఘర్షణకు దిగాడు అనంతరం అబ్దుల్ సిరాజుద్దీన్ తన వద్దనున్న బ్లేడును రెండు వేళ్ల మధ్యలో ఉంచుకొని ఆ ముగ్గురిపై తీవ్రంగా దాడి చేశాడు. వెంటనే ఉపాధ్యాయులు గాయపడిన విద్యార్థులను చికిత్స నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఈ దాడిలో ముజిమిల్‌కు ఎడమ పక్క టెముకలపైన తీవ్ర గాయమై ఆరు కుట్లు పడగా, సుభానీ, అఫ్రోజ్‌కు వీపుపై స్వల్ప గాయాలయ్యాయి. అనంతరం మర్షణ విషయాన్ని ప్రధానోపాధ్యాయుడు బాలకేశవులు పోలీసులకు సమాచారం అందించారు. ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డి తన సిబ్బందితో పాఠశాలకు చేరుకుని వివరాలు సేకరించి విద్యార్థులను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి విద్యార్థి



తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

### తమ పిల్లలను పాఠశాలకు పంపం

పాఠశాలలో విద్యార్థుల మధ్య ఘర్షణ చోటుచేసుకోవడంతో ఎస్ఐ ఇంద్రసేనారెడ్డి, హెచ్ఎం బాలకేశవులు పీఎంసీ కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. అబ్దుల్ సిరాజుద్దీన్ పాఠశాలకు వస్తే తమ పిల్లలను పాఠశాలకు పంపమని, టీసీలు తీసుకుని వెళ్లిపోతామని తల్లిదండ్రులు తెగేసి చెప్పారు. దీంతో స్పందించిన వారు విద్యార్థి తల్లిదండ్రులతో చర్చించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

## ఏఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ప్రముఖ ఎంఎన్‌సి కంపెనీ అయిన మహేంద్ర ఇన్ఫోటెక్ వారి ఆధ్వర్యంలో బుధవారం ఆత్మకూరులోని ఏఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో జరిగిన ప్రాంగణ ఎంపికలలో ఈ కళాశాలకు చెందిన 23 మంది విద్యార్థులు అత్యధిక ప్రతిభను కనబరచి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కళాశాల కరెస్పాండెంట్ ఎం.సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. తమ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు చదువుతోపాటు ప్రతి సంవత్సరం ప్రాంగణ ఎంపికలకు అవసరమైన రిక్రూట్మెంట్ శిక్షణను విశిష్ట అనుభవం కలిగిన వారిచే ఇవ్వడం జరుగుతుందన్నారు. అందువల్లనే ఇంత మంది విద్యార్థులు అత్యంత ప్రతిభను కనబరచి మహేంద్ర ఇన్ఫోటెక్ కంపెనీకి ఎంపిక అయినట్లు తెలియజేశారు అంతేకాకుండా ఈ సంవత్సరం ఇంటర్ పూర్తి చేయనున్న విద్యార్థులు కూడా తమ కళాశాలలో చేరి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా తెలియజేశారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల డైరెక్టర్ డి.ప్రసాద్, ప్రిన్సిపాల్ ఏ.శ్రీనివాసులురెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ఏ.రామ్మోహన్, డి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలకు ఆధార్ కార్డు నమోదు తప్పనిసరి

▸ మేయర్ పి.స్రవంతి జయవర్ధన్



నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వివిధ సంక్షేమ పథకాలను అందుకోవాలంటే ఆధార్ కార్డుల్లో పేర్ల నమోదు తప్పనిసరి అని నెల్లూరు నగరపాలక సంస్థ మేయర్ పి.స్రవంతి జయవర్ధన్ తెలియజేశారు. స్థానిక కోవూరు నియోజకవర్గంలోని ఇందు కూరుపేట మండల కేంద్రంలో ఐటీడీఏ వారి ఆధ్వర్యంలో ఆధార్ నమోదు కేంద్రాన్ని బుధ వారం మేయర్ ప్రారంభించారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్క పౌరుడు ఆధార్ నమోదు ద్వారానే వివిధ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలకు అర్హులైన లబ్ధిదా రులు కాగలరని తెలియజేశారు. స్థానిక గిరిజన ప్రజలందరూ నూతనంగా ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రం ద్వారా ఆధార్ కార్డులలో కుటుంబాల వారిగా తమ పేర్లను నమోదు చేసుకుని సంక్షేమ పథకాలను అందిపుచ్చు కోవాలని మేయర్ ఆకాంక్షించారు. ఆధార్ ఆవశ్యకతను ప్రజలకు వివరించిన అనంతరం ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేసినందుకు ఐటీడీఏ వారికి మేయర్ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ అధికారులు, సిబ్బంది, స్థానిక గిరిజన నాయకులు బీఎల్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# జేఈఈ మెయిన్స్ ఫలితాలలో విశ్వసాయి విజయాలు



నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ : క్రమశిక్షణ సీనియర్ ఆధ్యాపకులచే విద్యాబోధన పరిరక్షణ వల్లే తాము జేఈఈ మెయిన్స్ 2025లో అత్యధిక స్థాయి ఫలితాలు సాధించామని విశ్వసాయి విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ ఎస్.సత్యనారాయణ తెలియజేశారు. బుధవారం జేఈఈ మెయిన్స్ 2025 ఫలితాలు విడుదల సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తమ కళాశాలకి చెందిన 60మంది పైగా విద్యార్థులు జాతీయస్థాయిలో ఉత్తమ పర్సంటేజ్ సాధించారని వీరిలో సిహెచ్ సాయి రూపేష్ (హాల్‌టికెట్ నెం.250310636346) జాతీయస్థాయిలో 98.66శాతం సాధించారని, 10మంది విద్యార్థులు 90శాతం కంటే ఎక్కువ సాధించారని, మరో 45మంది విద్యార్థులు 80 శాతం కంటే ఎక్కువ పర్సంటేజ్‌తో గొప్ప ప్రతిభను కనబరిచారన్నారు. ఈ విజయాలను సాధించిన విద్యార్థులను అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందిని ప్రత్యేకంగా అభినందిస్తున్నట్టు ఆయన తెలియజేశారు. వైస్ చైర్మన్ కృష్ణమోహన్ మాట్లాడుతూ.. తాము రూపొందించిన, అవలంబించిన స్ట్రెస్ ఫ్రీ ఎడ్యుకేషన్, 5స్టెప్ ప్రోగ్రామ్స్ ద్వారా ఎంపీసీలో కూడా మంచి ఫలితాలు సాధిస్తున్నామని, ఈ ఫలితాల స్ఫూర్తితో ప్రత్యేకంగా రూపొందించిన విశ్వసాయి ఐఐటి అకాడమీకి విద్యార్థుల నుంచి మంచి స్పందన ఉందని ఆయన తెలియజేస్తూ విజయాలు సాధించిన విద్యార్థులను ఈ సందర్భంగా అభినందించారు. అదేవిధంగా విశ్వసాయి విద్యాసంస్థలు బైపీసీలోనే కాకా ఎంపీసీలో కూడా విశేష కృషి విశేష కృషి చేస్తున్నాయనటానికి ఈ ఫలితాలే నిరూపణ అన్నారు. ఏప్రిల్‌లో జరగబోయే జెఈఈ మెయిన్స్ ఫేజ్-2లో కూడా అసమాన్య ప్రతిభ కనబరిస్తారని దానికి తగిన ప్రోత్సాహం అధ్యాపకుల నుంచి ఉంటుందని తెలుపుతూ ఈ విజయపరంపర భవిష్యత్తులో అన్ని పోటీ పరీక్షల్లో కూడా కొనసాగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వసాయి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్స్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# మండలంలో రైతు నమోదు కార్యక్రమం ప్రారంభం



వెంకటాచలం, మేజర్‌న్యూస్ : వెంకటాచలం మండలంలోని గొలగమూడి, కంటేపల్లి, కనుపురు గ్రామాల్లో రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య (యూనిక్యూ ఫార్మర్ ఐడి) నమోదు కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి డి.హరి కరుణాకర్‌రెడ్డి పరిశీలించారు. మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల్లో ఈ నమోదు ప్రక్రియ కొనసాగుతుందని, రైతులు తమ ఆధార్ కార్డు, ఆధార్‌కు లింక్ అయిన మొబైల్ ఫోన్, పట్టాదారు పాస్‌బుక్ తీసుకుని హాజరై పొలాలను నమోదు చేయించుకోవాల్సిందిగా ఆయన సూచించారు. ఈ రైతు గుర్తింపు సంఖ్యను ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ యోజన, అన్నదాత సుఖీభవ, పంటల బీమా తదితర ప్రభుత్వ పథకాలకు అనుసంధానం చేయనున్నారు. కావున, మండలంలోని అందరూ రైతులు తప్పనిసరిగా అవకాశాన్ని వినియోగించుకోవాలని అధికారులు సూచించారు.

# 15న స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం : ఎంపీడీఓ




అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు మేరకు ఈనెల 15వ తేదీ శనివారం స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో సోక్ పిట్స్ నిర్మాణం, చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలు, కమ్యూనిటీ శానిటేషన్ సెంటర్స్, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణపు పనులు ప్రారంభోత్సవాలు చేపడతామని ఎంపీడీవో ప్రసన్నకుమారి తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని ప్రతి పంచాయతీకి ఒక ప్రత్యేక అధికారి నియమించడం జరిగిందని, వీరి ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీలలో స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో చేపట్టిన పనులను స్థానిక ప్రజా ప్రతినిధులను, నాయకులను, పంచాయితీ సిబ్బందిని, గ్రామ సచివాలయం సిబ్బందిని, ఎంజీఎన్ఆర్ఈజీఎస్ సిబ్బందిని సమన్వయం చేసుకొని ప్రారంభోత్సవ కార్యక్రమాలు చేపడతామని ఎంపీడీవో తెలిపారు.

# విద్యాశాఖ అధికారులకు సత్కారం



బోగోలు, మేజర్‌న్యూస్ : మండల విద్యా వనరుల కేంద్రంలో గణతంత్ర దినోత్సవ సందర్భంగా అవార్డు పొందిన మండల విద్యాశాఖ అధికారులు ఎం.జయమ్మ, నరసింహా రావుకు బోగోలు మండల ఉపాధ్యాయ బృందం బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారిని ఎం.జయమ్మ మాట్లాడుతూ.. అవార్డు అనేది అలంకారం కాదని మన వృత్తి పట్ల అంకిత భావం కలిగి అందరినీ కలుపుకుంటూ ముందుకు పోవడం వలన మండలానికి గుర్తింపు వచ్చిందన్నారు. అనంతరం పీపీ నరసింహారావు మాట్లాడుతూ.. బోగోలు మండలం అంటే బెస్ట్ అనే దృక్పథాన్ని రాష్ట్రాస్థాయిలో గుర్తింపు తీసుకురావాలని తెలియజేశారు. ఈ సందర్భంగా వివిధ ఉపాధ్యాయ సంఘాలు ఇరువురిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్‌రావు, శ్రీనివాసులు, లోడ్ రాజు, ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో వైసీపీ నాయకుడు మృతి



అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ : ఏఎస్ పేట మండలం హసనాపురం గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ రాజవోలు సొసైటీ అధ్యక్షులు కల్లూరు ప్రభాకర్‌రెడ్డి(45) గుండెపోటుతో మృతి చెందారు. మంగళవారం అర్ధరాత్రి సమయంలో గుండెపోటు వచ్చింది. క్షణాల్లోనే ఆయన హఠాన్మరణం చెందారని బంధువులు వాపోయారు. ప్రభాకర్ రెడ్డికి భార్య కౌసల్య కుమారుడు ఉన్నారు. ప్రభాకర్‌రెడ్డి మృతి చెందారన్న వార్త తెలుసుకొని మండలంలోని ప్రజా ప్రతినిధులు వివిధ పార్టీలకు చెందిన నాయకులు బంధువులు దిగ్భ్రాంతి చెందారు. పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రభాకర్‌రెడ్డి మృత దేహంవద్ద నివాళులర్పించారు. సంతాపం తెలిపారు. గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

# రాష్ట్రంలో 25లక్షల కోళ్లు మృతి

▸ తర్వాత మేల్కొన్న అధికార యంత్రాంగం

▸ బీజేపీ నమామి గంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్



నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ : అన్ని జిల్లాలతోపాటు నెల్లూరు జిల్లాలో 25 రోజులు వ్యవధిలో లక్షకు పైగా కోళ్లు మృతి చెందడం జరిగింది. గత సంవత్సర చలికాలంలో ఇదే సీజన్లో కోళ్లు పెద్ద ఎత్తున మృతి చెందడంతో కొన్ని రోజులుపాటు షట్ డౌన్ నిర్వహించారు. ముందస్తు చర్యలుగా చలికాలం సమయంలో కోళ్లకు వ్యాక్సిన్ కూడా అధికారులు అందించకపోవడంతో పెద్ద ఎత్తున కోళ్ల మరణాలు సంభవించాయి. నెల్లూరు జిల్లాలో ప్రత్యేకంగా పందాలకు వాడే జాతి కోళ్ళు పెద్ద ఎత్తున మృతి చెందాయి. నాటు కోళ్ల పెంపకం ధరలు భారీ ఎత్తున నష్టపోయారు. గోదావరి జిల్లాలో రోజుల వ్యవధిలో కోళ్ల పౌల్ట్రీలలో మృతి చెందడం తో బీహార్ లోని ప్రత్యేక ల్యాబ్‌కు శాంపిల్స్ పంపించారు. బర్డ్ ఫ్లూగా నిర్ధారణ కావడంతో అది అంటూ వ్యాధి కనుక ప్రజల ఆందోళన చెందుతున్నారు. తెలంగాణ రాష్ట్రం బర్డ్ ఫ్లూ భయంతో ఆంధ్ర నుండి తమ రాష్ట్రంలోనికి కోళ్ళ లోడ్‌తో వచ్చే వాహనాలను వెనక్కి పంపుతున్నారు. తెలంగాణతోపాటు రాష్ట్రంలో పలు ప్రాంతాలలో కోడి మాంస విక్రయాలు నిలిపివేశారు. ఉభయ గోదావరి కృష్ణ జిల్లాలలో కోళ్ల విక్రయాలు నిలిపివేశారు. మన రాష్ట్రంలో కూడా కొంత కాలం పాటు అంగన్వాడీలలో చిన్నపిల్లలకు అందించే కోడిగుడ్లపై జాగ్రత్త వహించేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి మిడతల రమేష్ విజ్ఞప్తి చేశారు. తీవ్ర స్థాయిలో పౌల్ట్రీ పరిశ్రమ దెబ్బతింటూ ఉండడంతో పౌల్ట్రీ రంగానికి చేయూతనిచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సాయం చేయాలని రమేష్ విజ్ఞప్తి చేశారు.

# హత్య కేసులో ముద్దాయిలు అరెస్ట్

- గాలిపటాల గొడవలే కారణం
- నగర డీఎస్పీ సింధుప్రియ వెల్లడి



**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :** నగరంలో ఇటీవల సంచలనం కలిగించిన యువకుడు హత్య కేసులో 8 మంది ముద్దాయిలను అరెస్ట్ చేసినట్లు డీఎస్పీ సింధుప్రియ తెలిపారు. బుధవారం నగర డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హత్యకు సంబంధించిన వివరాలను ఆమె వెల్లడించారు. ఈనెల 8వ తేదీ రాత్రి 9:30 గంటల సమయంలో నవాబుపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని వుడ్ హౌస్ సంఘానికి చెందిన కోడూరు కళ్యాణ్‌ను గుర్తు తెలియని వ్యక్తులు అతి కిరాటకంగా కత్తులతో నరికి హత్య చేసి పరారయ్యారు. మృతుడి భార్య కోడూరు వేళంగాని ఫిర్యాదు మేరకు సీఐ షేక్ అన్వర్ బాష కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా నిందుతుల ఆచూకీ లభ్యం కావడం వారిని బుధవారం అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. అరెస్ట్ అయిన వారిలో జాకీర్ హుస్సేన్ నగర్‌కు చెందిన ధోని పార్తి అజయ్ కుమార్, మనసుర్ నగర్‌కు చెందిన మురగన్ అజిత్ అలియాస్ కుల్లా, భగత్ సింగ్ కాలానికి చెందిన శివకుమార్, కుసుమ హరిజనవాడకు చెందిన ఉదయ్ కిరణ్, సత్యనారాయణపురం సెంటర్‌కు చెందిన సురేంద్ర అలియాస్ సూరీ, కంసాలి వీదికి చెందిన పవన్ కుమార్, శెట్టి గుంట రోడ్డు కు చెందిన రమేష్, కిసాన్ నగర్‌కు చెందిన మనోజ్ కుమార్‌లను అరెస్ట్ చేసి మేజిస్టేట్ ముందు హాజరు పరిచమని తరువాత రెమెండ్‌కు తరలించామన్నారు. ముద్దాయిల నుంచి మరణాయుధాలు, మూడు మోటార్ సైకిళ్ళు స్వాధీనంచేసుకొన్నట్లు తెలిపారు. వీరందరిపై రౌడీషీట్ ఓపెన్ చేయనున్నట్లు డీఎస్పీ సింధుప్రియ పేర్కొన్నారు. ఈ సమావేశంలో సీఐ అన్వర్ బాష సిబ్బంది పాల్గొన్నారు.

## ఆటోనగర్ ఆటో టెక్నీషియన్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ఏర్పాటు



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ పరిధిలోని ఆటోనగర్ సమగ్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని నూతన ఆటోనగర్ ఆటో టెక్నీషియన్ వెల్ఫేర్ అసోసియేషన్ నేతలు ప్రకటించారు. ఈ సందర్భంగా నెల్లూరు ఆటో నగర్లో నూతన కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి సాబీర్ ఖాన్ మాట్లాడుతూ.. ఆటోనగర్ నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి వల్లే ఆటోనగర్ అభివృద్ధి సాధ్యమైందన్నారు. ఆటోనగర్‌లో మొత్తం 27 ట్రేడ్‌లు ఉండగా ఐక్యంగా ఈ కమిటీని ఏర్పాటు చేసుకున్నామన్నారు. ఆటోనగర్ ఆటో టెక్నీషియన్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులుగా కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, అధ్యక్షులుగా జి.రమేష్, ప్రధాన కార్యదర్శిగా ఎం.శ్రీకాంత్ ఎన్నుకొన్నారు. ట్రెజరర్‌గా ఉమర్ ఫరూక్, జూనియర్ ట్రెజరర్‌గా హరిబాబును ఎన్నుకున్నారు త్వరలోనే నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి సమక్షంలో నూతన కమిటీ ప్రమాణ స్వీకారం ఉంటుందని ఆటోనగర్ లక్ష్మీరెడ్డి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో శంకర్, సుధాకర్, బాబు, జిలాని, బ్రహ్మారెడ్డి పాల్గొన్నారు.

# 14న నెల్లూరులో కిసాన్ మేళా

- వ్యవసాయంలో ఆధునిక సాంకేతికతపై రైతులకు అవగాహన
- 60 స్టాళ్లతో వ్యవసాయ ప్రదర్శన ఏర్పాటు
- తిరుపతి వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త డాక్టర్ సుమతి



**నెల్లూరు, కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** ఆచార్య ఎన్జీరంగా విశ్వవిద్యాలయం, రాష్ట్ర వ్యవసాయ శాఖ సంయుక్తంగా ఈనెల 14న నెల్లూరులోని ఆచార్య ఎన్జీ రంగా విశ్వవిద్యాలయం వ్యవసాయ పరిశోధనా స్థానంలో కిసాన్ మేళా ను నిర్వహించనున్నట్లు తిరుపతి వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త డాక్టర్ సుమతి తెలిపారు. బుధవారం నగరంలోని వ్యవసాయ పరిశోధన స్థానంలో ఆమె పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆధునిక సాంకేతికత, లాభసాటి వ్యవసాయం అనే ప్రధాన అంశంతో రైతులకు వ్యవసాయ విజ్ఞానాన్ని అందించడమే లక్ష్యంగా నగరంలోని ఆకుతోట సమీపంలో గల వ్యవసాయ పరిశోధన స్థానంలో కిసాన్ మేళాను ఏర్పాటు చేసినట్లు ఆమె చెప్పారు. ఈ కిసాన్ మేళాలో ఆధునిక వ్యవసాయ పరిజ్ఞానంపై రైతులకు అవగాహన కల్పించేందుకు 60 స్టాళ్లతో వ్యవసాయ ప్రదర్శన ఉంటుందని చెప్పారు. వివిధ వ్యవసాయ పంటలైన వరి, అపరాలు, వేరుశనగ, నూనె గింజలు, పత్తి, చిరుధాన్యాలకు సంబంధించిన ప్రధాన శాస్త్రవేత్తలు ఆ పంటలలో చేపట్టవలసిన వివిధ ఆధునిక వ్యవసాయ యాజమాన్య పద్ధతులను రైతులకు వివరిస్తారన్నారు. వ్యవసాయ, ఉద్యానవన, ఆక్వా, మత్స్య రంగాలకు సంబంధించిన శాస్త్రవేత్తలు, మంత్రులు, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు ఈ కిసాన్ మేళాలో పాల్గొంటారని ఆమె చెప్పారు. అన్నదాతలందరూ ఈ కిసాన్ మేళాలో పాల్గొని వ్యవసాయంలో ఆధునిక సాంకేతిక విజ్ఞానం అందిపుచ్చుకుని ఈ కిసాన్ మేళా ను విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు.

### ప్రేమ పేరుతో మోసం..

## యువతి ఫిర్యాదుతో కేసు నమోదు

**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** వెంకటాచల సత్రం మండలం, కసుమూరు గ్రామంలో ప్రేమ పేరుతో మోసం చేసిన యువకుడిపై పోలీసులు కేసు నమోదు చేశారు. బాధితురాలు కడివేటి కల్యాణి (20) బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆమె ఫిర్యాదు ప్రకారం, కోలా మస్తాన్ బాబు (23) తాను వివాహం చేసుకుంటానని తప్పుడు హామీ ఇస్తూ మోసం చేశాడు. అతని మాటలు నమ్మిన బాధితురాలు, అతనితో సంబంధం కొనసాగించింది. అయితే, ఈ విషయం కుటుంబ సభ్యులకు తెలియగానే, వారు యువకుడిని వివాహం చేసుకోవాలని కోరారు. అయితే, అతను నిరాకరించాడు. మోసపోయినట్లు గ్రహించిన యువతి న్యాయం కోరుతూ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ నేపథ్యంలో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## నెల్లూరు నగరంలో వైసీపీ పనితీరు బాగుంది

- వైఎస్ జగన్ ఎమ్మెల్సీకి కితాబు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యలతోపాటు పార్టీ నేతలకు అండగా నిలిచిన పర్వతరెడ్డిని బుధవారం మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి అభినందించారు. పార్టీ గ్రాఫ్‌ను మరింతగా పెంచారని ప్రశంసించారు. నెల్లూరు నగరంలో ప్రజా సమస్యలపై మరింత క్రియాశీలకమైన పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు ఊటుకూరు నాగార్జునను జగన్‌కు పరిచయం చేశారు.

## వైసీపీ విప్‌ను ఉల్లంఘించిన మేయర్‌తో సహా కార్పొరేటర్లకు షోకాజ్ నోటీసులు జారీ

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ఇటీవల జరిగిన నెల్లూరు నగర కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కరీముల్లాకి కాకుండా స్వతంత్ర అభ్యర్థికి ఓటు వేసిన 42 మంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లకు షోకాజ్ నోటీసులను ఎన్నికల ప్రిసైడింగ్ అధికారి జాయింట్ కలెక్టర్ కార్తీక్ బుధవారం జారీ చేశారు. పార్టీ జారీ చేసిన విప్‌ను ఉల్లంఘించారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విప్ ఊటుకూరు నాగార్జున, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కలిసి ప్రిసైడింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్‌ని కలిసి విప్ ఉల్లంఘనకు పాల్పడ్డ కార్పొరేటర్ల పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ రాతపూర్వకంగా ఫిర్యాదు అందజేశారు. వీరు చేసిన ఫిర్యాదు మేరకు ప్రిసైడింగ్ అధికారి కార్తీక్ 42 మంది కార్పొరేటర్లకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. వారం రోజుల్లోగా దీనిపై వివరణ ఇవ్వాలని లేని పక్షంలో చర్యలు తీసుకుంటామని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. షోకాజ్ నోటీసులు జారీ కావడంతో వివరణలు ఇవ్వడానికి నిపుణుల సలహాలు తీసుకుంటున్నట్లు తెలిసింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తీసుకున్న నిర్ణయానికి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఒక పార్టీ నుంచి గెలిచి ఆ పార్టీ జారీ చేసిన విప్‌ను ఉల్లంఘించిన కార్పొరేటర్లకు ఇదే సరైన గుణపాఠం అన్న చర్చ నగరంలో గట్టిగా నడుస్తుంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తీసుకున్న నిర్ణయానికి కార్పొరేటర్లకు అనర్హత వేటు తప్పదన్న సంకేతాలు వెలువడుతున్నాయి.

### బీసీ రుణాల దరఖాస్తు గడువు

## 15 వరకు పెంపు : చిత్తూరు కలెక్టర్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వమంది స్తున్న బీసీ కార్పొ రేషన్ల రుణాలను అర్హులందరికీ అందజేయడానికి, లబ్ధిదారుల నుంచి వస్తున్న విన తులను దృష్టిలో పెట్టుకుని బీసీ, ఈడబ్ల్యూఎస్, కాపు సహా వివిధ కార్పొరేషన్ల ఆధ్వర్యంలో మంజూరు చేస్తున్న యూనిట్లకు దరఖాస్తుల గడువును ప్రభుత్వం ఈ నెల 15వ తేదీ వరకూ పెంచడం జరిగిందనీ, అర్హులైన నిరుద్యోగ యువత స్వయం ఉపాధి యూనిట్ల స్థాపన కొరకు దరఖా స్తులు ఈ నెల 15లోపు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానంలో ఊంజల్ సేవ





**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు దర్గామిట్టలో వేంచేసి ఉన్న శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు మాఘపౌర్ణమి సందర్భంగా బుధవారం ఉదయం ఆలయ ప్రధానార్చకులు, వేద పండితుల ఆధ్వర్యంలో రమాదేవి సమేత సత్యనారాయణ స్వామి వ్రతం అత్యంత వైభవంగా జరిగిందని ఆలయ కార్య నిర్వహణ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారి అయిన కోవూరు జనార్దన్ రెడ్డి వ్రతంలో పాల్గొని భక్తులకు శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతము ఫోటోలు, వెండి సత్యనారాయణ ప్రతిమ అందజేశారు. ఆలయ ప్రధాన అర్చకులు భక్తులకు సత్యనారాయణ వ్రత మహత్యంను గురించి వివరించి వ్రతం అనంతరం అన్నవరం శ్రీ సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం నుండి తీసుకొని వచ్చిన స్వామివారి ప్రసాదాలు భక్తులకు అందజేశారు. తదుపరి సాయంత్రం వీణా కచ్చేరి, సౌందర్యలహరి, వేద మంత్రోచ్చారణలతో శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి ఊంజల్ సేవ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారని ఆలయ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారి, ఆలయ ప్రధాన అర్చకులు రఘురామమూర్తి, ఏవి రామకృష్ణ శర్మ వేద పండితులు ఆలయ సిబ్బంది వారి పర్యవేక్షణలో అత్యంత వైభవంగా జరిగిందని తెలిపారు.

# సీఎం కందుకూరు పర్యటనకు ఏర్పాట్లు పరిశీలన



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 15వ తేది శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు జిల్లాలోని కందుకూరు పట్టణంలో పర్యటించనున్నారు. ప్రతి నెలా మూడవ శనివారం రాష్ట్ర వ్యాప్తంగా స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తున్న దృష్ట్యా, ఈ నెలలో జిల్లాలోని కందుకూరు నియోజకవర్గంలో ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణ కాంత్, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ సంపత్ కుమార్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎండి అనిల్ కుమార్ రెడ్డి, నెల్లూరు మున్సిపల్ కమిషనర్ సూర్య తేజ, కందుకూరు సబ్ కలెక్టర్ టి శ్రీ పూజ, ఇతర అధికారులతో కలసి కందుకూరు పట్టణంలోని వివిధ ప్రాంతాలను పరిశీలించారు. తొలుత స్థానిక టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ ను పరిశీలించి అధికారులకు తగు సూచనలు జారీ చేశారు. అనంతరం టిడ్కో ఇళ్ల సముదాయం, వాసవీ నగర్, ఇతర ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం ప్రజలతో ముఖ్యమంత్రి ముఖాముఖి మాట్లాడేందుకు ఏర్పాటు చేస్తున్న వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రాంతాన్ని పరిశీలించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. స్థానిక శాసన సభ్యులు, అధికారులతో ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పై చర్చించారు. ముఖ్యమంత్రి పర్యటనకు అన్ని ఏర్పాట్లు పక్కాగా నిర్వాహించాలని ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. సరైన పోలీస్ బందోబస్తు, బారికేడింగ్, స్టాల్స్‌లను ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు.

# పనుల్లో పస లేదు.. నిర్వహణ బాలేదు



*(మొదటి పేజీ తరువాయి)*

సోమశిల ప్రాజెక్టు ఎస్‌ఈ బీవీ రమణారెడ్డి అధికారికి తెలిపారు. అది సరే.. గతంలో చేసిన పనుల పటిష్టత నాణ్యత మాటేంటి ? అని ఆయన ప్రశ్నించారు. జరిగిన పనుల్లో ఎక్కడ పసలేని తత్వమే కనిపిస్తోందని మండిపడ్డారు. ఏంటి కాంట్రాక్టర్లతో కుమ్మక్కయ్యారా, పనుల నిర్వహణపై మీ పర్యవేక్షణ సాగించారా.. అని సున్నితంగా అధికారులను ప్రశ్నించారు. రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రాజెక్టుల స్థితిగతులను పరిశీలనలు చేస్తూ వస్తున్న పరిస్థితులను చూసి నేను పనుల నిర్వహణ ఏమాత్రం జరిగాయో చెప్పగలనని, నాకు కథలు చెప్పవద్దు.. అంటూ సున్నితంగా హెచ్చరించారు. పనుల నిర్వహణ ఎలా చేపట్టాలనిది మనం గుత్తేదారికి చెప్పాలి కానీ వారు ఎలా చేసిన చూస్తూ ఉండరాదని హితవు పలికారు. గేట్లకు ఎఫక్స్ వేయాల్సి ఉండగా ఎనామిల్‌తో పనులు ఎలా చేస్తారని ప్రశ్నించారు. తప్పులు సరి చేసుకోవాలని ఎన్నో మారులు ఎందరికి చెబుతున్న మన అధికారుల్లో చలనం రావడం లేదని అసహనం వ్యక్తం చేశారు. ఇక్కడి పరిస్థితులు చూశాక అంతా ఓపెన్‌గా మాట్లాడుతున్నానని అర్థం చేసుకోవాలన్నారు. ఇకనైనా చేపట్టబోవు పనుల విషయంలో శ్రద్ధ కగి ఉండాలన్నారు. మద్రాసు కెనాల్ ప్రాంతానికి వెళ్లి గేట్ల పరిస్థితిని పరిశీంచారు. గేట్లు ఫ్ట కావడంలేదని వాటి నిర్వహణ విషయంలో వ్యయ ప్రయాసలు పడుతున్నామని సోమశిల ప్రాజెక్టు అధికారులు తెలిపారు. డిజైన్ మార్పుతో నూతన గేట్ల వ్యవస్థ ఏర్పాటు జరగాలని తగు ప్రతిపాదనలు పంపాలని ఆయన వారికి సూచించారు. అనంతరం సోమశిలలోని అతిథి గృహంలో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. సోమశిల ప్రాజెక్టు స్థితిగతులు అద్వానంగా ఉన్నాయని వాటిని సరి చేసేందుకు తాము పరిశీలనలు చేసిన విషయాలను నివేదికగా ప్రభుత్వానికి సమర్పిస్తానని తెలిపారు. ప్రాజెక్టుల స్థితిగతులు మార్చాలని తమకు ఆసక్తి ఉన్న పనుల నిర్వహణకు నిధులలేమి శాపంగా మారిందని అన్నారు. రాబోవు వర్షాకాలం సీజన్‌లోపు పనులు ప్రారంభం అయ్యేలా తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. కార్యక్రమంలో విజయవాడ, తిరుపతి, కడప, నెల్లూరు జిల్లా మెకానికల్ క్వాటీ కంట్రోల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకామాక్షి అమ్మవారికి వెండి ఆభరణాలు విరాళం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ :** కపిలతీర్థంలోని శ్రీ కపిలేశ్వర స్వామి ఆలయంలోని శ్రీకామాక్షి అమ్మవారికి 9 కేజీల 115 గ్రాముల వెండి ఆభరణాలను తిరుమల వాస్తవ్యులు ఎస్వీ నరహరి దంపతులు బుధవారం విరాళంగా అందించారు. సుమారు రూ.9.28 లక్షలు విలువ చేసే 12 రకాల ఆభరణాలను కపిలతీర్థం ఆలయంలోని ఊంజల్ మండపం వద్ద టిటిడి తిరుపతి జేఈవో వి. వీరబ్రహ్మంకు దాత అందజేశారు. దాత అందించిన వెండి ఆభరణాలలో అమ్మవారికి కిరీటం-1, చెవులు-2, చేతులు-4, పాదాలు-2, పీఠం -2, అమ్మవారికి చీర-1 ఉన్నాయి. అనంతరం ఆభరణాలకు అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా దాత ఎస్వీ నరహరి దంపతులను టిటిడి జేఈవో వి. వీరబ్రహ్మం శాలువతో సత్కరించి స్వామివారి ప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో దాత కుటుంబసభ్యులు, టిటిడి డిప్యూటీ ఈవో దేవేంద్రబాబు, ఏఈవో కె.సుబ్బరాజు, సూపరింటెండెంట్ కె.పి.చంద్రశేఖర్, డిఈ మల్లయ్య, టెంపుల్ ఇస్పెక్టర్ ఎ.రవికుమార్ అధికారులు పాల్గొన్నారు.

## కోడి మాంసంపై అపోహాలు వద్దు

● జిల్లా పశుసంవర్ధక శాఖ జే డి ప్రభాకర్

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్ :** కోడి గుడ్లు, మాంసం పై అపోహాలు వద్దని పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డా.ఎం. ప్రభాకర్ తెలిపారు. రాష్ట్రంలో బర్డ్ ఫ్లూ వైరస్ వ్యాదిని కోళ్ళలో నిర్ధారించడం దృష్ట్యా గోదావరి జిల్లా జిల్లాలోని పశు సంవర్ధక శాఖ ముందస్తు చర్యగా జిల్లాలోని స్థానిక పశువుల వైద్యాధికారులచే తనిఖీ చేయగా, ప్రస్తుతం జిల్లాలో బర్డ్ ఫ్లూ వ్యాధి లేదని జిల్లాలో కోళ్ళలో ఎటువంటి అసాధారణ మరణాలు నమోదు కాలేదని నిర్ధారించారు. ముందస్తు వ్యాధి నిరోధక చర్యలలో భాగంగా జిల్లాలోని కోళ్ళ రైతులను తగు నివారణ చర్యలను చేపట్టి వ్యాదిని వ్యాపించకుండా జాగ్రత్త వహించగలరని సూచించడమైనది. ఇందులో భాగంగా ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుండి కోళ్ళ రవాణా విషయంగా స్థానిక చెక్ పోస్టు సిబ్బందిని అప్రమత్తం చేయడమైనది. అపోహలకు పోకుండా కోడి మాంసం గుడ్లు వినియోగించేవారు ఎప్పటిలాగే వినియోగించుకోగలరని తెలియజేయడమైనదని. బర్డ్ ఫ్లూ వ్యాధి గురించి ఎటువంటి అపోహలు, ఆందోళనలను నివృత్తి చేయడానికి పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉన్నతాధికారుల ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడమైనదని. బర్డ్ ఫ్లూ వ్యాధి నివారణ చర్యల నిమిత్తమై మరిన్ని వివరాలకు స్థానిక పశు వైద్యాధికారులను సంప్రదించగలరని ఆ ప్రకటనలో తెలిపారు.

## నగరవనం పార్క్ ప్రారంభించిన ఎమ్మెల్యే కురుగొండ్ల

**వెంకటగిరి, మేజర్‌న్యూస్ :** వెంకటగిరి మున్సిపాలిటీ పరిధిలో... అటవీశాఖ ఆధ్వర్యంలో సుమారు 50పైగా ఎకరాల్లో ఏర్పాటు చేసిన నగరవనం పార్క్‌ను, అటవీశాఖ అధికారులతో కలిసి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభా కార్యక్రమంలో ఎమ్మెల్యే కురుగొండ్ల మాట్లాడుతూ వెంకటగిరి ప్రజలకు ఆహ్లాదకరంగా నగర వనం పార్క్‌ను తన హయాంలో ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రజలకు సంక్షేమంతో పాటూ ఆనందం, ఆహ్లాదకర వాతావరణంలో ఈ నగరవనం పార్కను మరింత అభివృద్ధి చేస్తామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అటవీశాఖ అధికారులు,భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ,మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు, వెంకటగిరి పట్టణ, వెంకటగిరి రూరల్, డక్కిలి మండలాల అధ్యక్షులు, మరియు పట్టణ ముఖ్య నాయకులు, సీనియర్ నాయకులు,తిరుపతి పార్లమెంట్, రాష్ట్ర, పట్టణ, యువత, ఐటీడీపీ, మహిళ అనుబంధ కమిటీ సభ్యులు, పోలీస్ సిబ్బంది, అటవీశాఖ అధికారులు, తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### శివరాత్రి బ్రహ్మోత్సవాలకు రావాలని

## పార్లమెంటు స్పీకర్, కేంద్ర మంత్రులకు ఆహ్వానం

- ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మహాశివరాత్రి బ్రహ్మోత్సవా లకు రావాలని శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి బుధవారం ఢిల్లీలో పార్లమెంట్ స్పీకర్ ఓం బిర్లా. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు. కేంద్రమంత్రి పియుష్ గోయల్‌లని కలిసి శ్రీ కాళహస్తీశ్వర స్వామి మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు. గుడిమల్ల బ్రహ్మోత్సవాలకు రావాలని శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ఆహ్వాన పత్రికలు అధికారిక ఆహ్వానం అందించారు.

# దూళి, దుమ్ముతో దుర్భరంగా రోడ్లు

**నెల్లూరు టౌన్, మేజర్‌న్యూస్ :** నగరంలోని పలు ప్రాంతాల్లో ప్రధాన రహదారులు సైతం దుమ్ము ధూళితో నిండిపోయి ఉన్నాయి. రోడ్డుపై ఒక వాహనం వెళ్లిందంటే ఈ దుమ్ముదులి వల్ల ప్రజలు పడే అవస్థలు వర్ణాతితం. నగరంలో ఒకపక్క వాయు కాలుష్యం పెరిగిపోయింది. వీటివల్ల ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు. రోడ్లకు ఇరువైపులా కాలుష్యాన్ని నివారించేందుకు అవసరమైన చెట్లు, పచ్చదనం లేకపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. నగరంలోని చాలా రోడ్ల వద్ద మట్టి దిబ్బలు ఉన్నప్పటికీ వాటిని సంబంధిత శాఖల వారు తొలగించకపోవడం విశేషం. జొన్నవాడకు వెళ్లే రోడ్డు నుంచి పొదలకూరు రోడ్డు వరకు ఈ రోడ్డు దుమ్ము ధూళితో నిండిపోయి ఉంటుంది. అదేవిధంగా చాలా చోట్ల రోడ్ల పక్కనే కంకర గుట్టలు, మట్టి దిబ్బలు ఉన్న వాటిని పట్టించుకునే వారే లేరు. అదేవిధంగా మినీ బైపాస్ రోడ్డు, నేషనల్ హైవే రోడ్డు వరకు చాలా చోట్ల రోడ్లు కు ఇరువైపులా దుమ్ము ధూళితో నిండిపోయి ఉంది. నగరంలోని పలు ప్రాంతాల్లో రోడ్లు చాలా చోట్ల దుర్భరంగా ఉన్నాయి. వీటివల్ల దుమ్ము ధూళి ఎక్కువై కాలుష్యం పెరిగిపోయింది. అదేవిధంగా కొన్నిచోట్ల చెత్త కుప్పలు, వ్యర్ధాలను దహనం చేస్తూంటారు. దీని దీనివల్ల ఆయా ప్రాంతాల్లో కాలుష్యం వల్ల ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. జడ్పీ కాలనీ, పోస్టల్ కాలనీ, తదితర ప్రాంతాల్లో చెత్తకుప్పలను ఎప్పటికప్పుడు దహనం చేస్తున్నారు. పొదలకూరు రోడ్డు మార్గంలో చాలా చోట్ల రోడ్ల దెబ్బతిని ఉండడంతో దెబ్బతిన్న రోడ్లలో వాహనాలు జోరు అధికమై ప్రజలు పడే



అవస్థలు వర్ణాతీతం. ఈ రోడ్లపై దుమ్ము ధూళితో ప్రజలు నిత్యం అవస్థలు పడుతున్నారు. బీటీ రోడ్డు కాస్త కొన్ని ప్రాంతాల్లో మెటల్ రోడ్డుగా మారింది. అదేవిధంగా ఇసుక వాహనాల జోరు వల్ల కూడా రోడ్లలో ఇసుక పడవేస్తూ వాహనాలు వెళ్తుండడంతో వీటి వల్ల ఈ రోడ్డుపై వెళ్లే వాహనాలు వల్ల దుమ్ము దులితో కూడా ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఇకనైనా అధికారులు నగరంలో రోడ్లను పరిశుభ్రంగా ఉండేలా తగు చర్యలు తీసుకుంటే ప్రజలను కాలుష్యం నుంచి కాపాడిన వారవుతారు.




## ఖాళీ స్థలాల యజమానులకు నోటీసులు ఇవ్వండి : కమిషనర్





**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలో అపరిశుభ్రంగా ఉన్న ఖాళీ స్థలాలను గుర్తించి జంగిల్ క్లియరెన్స్ కోసం ఆయా స్థలాల యజమానులకు నోటీసులు జారీ చేయాలని కమిషనర్ సూర్య తేజ వార్డు సచివాలయ అడ్మిన్ కార్యదర్శులను ఆదేశించారు. పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా బుధవారం స్థానిక 41వ డివిజన్ పరమేశ్వరి నగర్, రాజీవ్ గృహకల్ప పరిసర ప్రాంతాలలో కమిషనర్ పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ఖాళీ స్థలాల యజమానుల వివరాలను సంబంధిత సబ్ రిజిస్టర్ వారి కార్యాలయం నుంచి సేకరించాలని, స్థలాల యజమానుల ద్వారానే జంగల్ క్లియరెన్స్ చేయించి వేకంట్ ల్యాండ్ టాక్స్ విధించి వసూలు చేయాలని రెవిన్యూ సిబ్బందిని ఆదేశించారు. గతం నుంచి ఫ్లోర్ పాయింట్లుగా వాడుతున్న ప్రదేశాలను గుర్తించి నగరపాలక సంస్థ హెచ్చరిక బోర్డులను ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలని హెల్త్ ఆఫీసర్, వారి సిబ్బందిని ఆదేశించారు. అన్ని డ్రైనేజీ కాలువలలో పూడికతీత, సిల్ట్ ఎత్తివేత పనులు నిరంతరం జరిగేలా పర్యవేక్షించాలని శానిటేషన్ అధికారులను కమిషనర్ ఆదేశించారు. వీధి దీపాల సమస్య లేకుండా ప్రతి విద్యుత్ స్తంభానికి లైట్లు ఏర్పాటు చేయాలని, అవసరమైన చోట ఎక్కువ వెలుగులు ఇచ్చే హై మాక్స్ లైట్లు అమర్చాలని, అలాగే నీటి సరఫరా వాల్వుల (స్కవర్) గుంటల వద్ద పరిశుభ్రంగా వుండేలా వెంటనే చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఇంజనీరింగ్ విభాగం వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ విజయలక్ష్మి, నెల్లూరు నగరపాలక సంస్థ ఎస్ఈ రామ్మోహన్ రావు, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ చైతన్య, వెటర్నరీ రెవెన్యూ అధికారి ఇనాయతుల్లా, వెటర్నరీ వైద్యులు డాక్టర్ మదన్ మోహన్, ఉద్యాన శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రదీప్ కుమార్, ఇంజనీరింగ్, శానిటేషన్, టౌన్ ప్లానింగ్, రెవిన్యూ విభాగాల అధికారులు, సచివాలయాల కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని ములుమూడి, కొమ్మరపూడి గ్రామాలలో, 22వ డివిజన్‌లలో సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు కార్యక్రమంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. నేను టెంకాయి కొట్టి శంకుస్థాపన చేస్తే పనులు ప్రారంభం కావలసిందే.. చెప్పిన గడువులోపు పని పూర్తి చేసి ప్రారంభోత్సవాలు చేస్తామని పేర్కొన్నారు. అదేవిధంగా పేద, సామాన్య, మధ్యతరగతి ప్రజలు నివాసం ఉన్న ప్రాంతాలలో సమస్యలను గుర్తించి అధికంగా అభివృద్ధి చేసే దిశగా అడుగులు వేస్తామని తెలియజేశారు. ములుమూడి, కొమ్మరపూడి గ్రామాలలో ఇప్పటికే పలు అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఇంకా సమస్యలను గుర్తించి మరింత అభివృద్ధికి కృషి చేస్తామని ప్రకటించారు. అదేవిధంగా కొమ్మరపూడిలో ఎన్నో అభివృద్ధి పనులు చేసినా, కొమ్మరపూడి లిఫ్ట్ ఇరిగేషన్ పనులు పూర్తి అయితేనే నా కల సార్థకం అవుతుందని పేర్కొన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ అభివృద్ధికి



సహకరిస్తున్న కూటమి ప్రభుత్వానికి, గౌరవ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడుకి నా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ములుమూడి, కొమ్మరపూడి గ్రామాల, 22వ డివిజన్ టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### కేంద్ర మంత్రిత్వ శాఖ..
## కమిటీ సభ్యునిగా బీద మస్తాన్ రావు



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** పార్లమెంటు సభ్యులు (రాజ్యసభ) బీద మస్తాన్ రావు యాదవ్ని కేంద్ర మత్స్య, పశుసంవర్ధక, పాడి పరిశ్రమ మంత్రిత్వ శాఖ సంప్రదింపుల కమిటీ సభ్యునిగా భారత ప్రభుత్వం నామినేట్ చేశారు. బీద మస్తాన్ రావు యాదవ్ మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి మంత్రిత్వ శాఖ సంప్రదింపుల కమిటీ సభ్యునిగా నామినేట్ చేసినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్కి, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధనకర్‌కి కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థినులకు అవగాహన సదస్సు



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఏఎస్ పేట మండలం శ్రీకొలను గ్రామంలోని జడ్పీ హైస్కూల్లో విద్యార్థినులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్‌లపై అవగాహన సదస్సును సంగం సీఐ వేమారెడ్డి నిర్వహించారు. ఏఎస్పేట ఎస్ఐ ఏ.సైదులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంఘం సీఐ వేమారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐ వేమారెడ్డి మాట్లాడుతూ.. సర్కిల్ పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలలో విద్యార్థినులకు, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బందిలకు ఈ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అన్ని పాఠశాలలో విద్యార్థినులకు లైంగిక దాడులపై గుడ్ టచ్ బ్యాడ్ టచ్‌ల గురించి సైబర్ క్రైమ్స్ గురించి అవగాహన కల్పిస్తూ పలు సూచనలు చేస్తున్నట్లు తెలిపారు. ఎవరైనా లైంగిక సంబంధిత వేధింపులకు పాల్పడుతున్నట్టు అనుమానం కలిగిన వారి చర్యల పట్ల సందేహం కలిగిన అటువంటి వ్యక్తుల గురించి తల్లిదండ్రులకు, సన్నిహితులకు లేదా పోలీసులకు తెలియపరచాలని సీఐ వేమారెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ హెచ్ఎం ఉపాధ్యాయ సిబ్బంది మహిళా పోలీసులు పాల్గొన్నారు.